Regd. No.
H. NL 18
సంపుటి: 56
సంచిక: 30

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

26-7-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

# కంటనీరు పెట్టిస్తున్న కారంచేడు!

( మా హైదరాబాదు విలేఖరి )

ప్రకాశంజిల్లా కారంచేడులో [illegible] ఘటనలు. హరిజనులపై [illegible]గించిన దారుణ హత్యాకాండ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రతిష్టను దారుణదెబ్బ హరిజనులపై దాడి చేసి వారి ఆస్తిని ధ్వంసంచేసిన సంఘటనలు ఎన్నో జరిగాయి. అయితే ఇంతపెద్ద ఎత్తున హరిజనులను వేటాడి చంపిన సంఘటన



## పట్టువిడుపుల ప్రధాని రాజీవ్

పంజాబ్ సమస్యను పరిష్కరించి, పోరాటాధ్యాయాన్ని పరిసమాప్తం చేసి పార్టీ, వర్గరహితంగా అందరి హర్షామోదాలకు పాత్రుడైన ప్రధాని రాజీవ్ గాంధీ.

**తండ్రికి మించిన తనయ అనిపించుకున్నది ఇందిరాగాంధీ–**
**తల్లికి తగిన తనయుడనిపించుకుంటూరా రాజీవ్?**

తీస్తున్న సంఘటనగా పరిణమిస్తున్నది. 1983 లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిందిమొదలు పదరికుప్పంనుంచి వెంకటకృష్ణాపురం (గుంటూరు) వరకు రాష్ట్రంలో ఇంతకుముందెన్నడూ జరగనివిధంగా, కమ్మకులస్థులు ప్రత్యేకించి ముఖ్యమంత్రికి బంధువులైనవారే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని వార్తలు వస్తుండడంతో కారంచేడు సంఘటన అంతర్జాతీయదృష్టిని ఆకర్షిస్తున్నది. తన బంధువులకు ప్రమేయం ఉన్నట్లు తేలడంతో ముఖ్యమంత్రి శ్రీ రామారావు పరిస్థితి ముందునుయ్యి వెనుక గొయ్యిలాగా మారినట్లు తెలుస్తున్నది. కారంచేడు మారణహోమానికి తగిన సంజాయిషీ ఇచ్చుకోలేక గందరగోళంలో ఎలా గట్టెక్కాలి అని ఆత్మ రక్షణ [illegible] తెలుగుదేశం పార్టీ ప్రయత్నిస్తున్నది.

కారంచేడు, ముఖ్యమంత్రి పెద్దల్లుడు డాక్టర్ వెంకటేశ్వరరావు స్వగ్రామమే కాక రాష్ట్రంలో అతి సంపన్నులైన కమ్మ వారికి పుట్టినిల్లు. చలనచిత్రరంగంలో కోట్ల ఆస్తులను గడించిన కమ్మప్రముఖులంకూడా ఇదేవూరు. మొన్న జరిగిన దారుణంలో ముఖ్యమంత్రి వియ్యంకుడు దగ్గుపాటి చెంచురామయ్య హస్తం ఉందని, ఆయన ప్రమేయంతోనే ఈ హత్యాకాండ కొనసాగిందని పోలీసు వర్గాలకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. కారంచేడులో జరిగినఘోరాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందిందని. అది చదువుతుంటే కళ్ళవెంట నీళ్ళురాక మానవని ఒక ఇంటలిజెన్స్ అధికారి అన్నారు. హరిజనులు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ)కి ఓటువేసినందువల్లనే కమ్మకులస్థులు ఈ ఘోరానికి తలపడ్డారనే విషయం వివాదాస్పదంగా మారింది. అయితే ఇది నూటికి నూరుపాళ్ళు యదార్థమని పోలీసువర్గాలవారు చెబుతున్నారు. ఈ విషయాన్ని రాష్ట్రంలోని పత్రికలేకాదు, ఢిల్లీనుంచి వెలువడే "స్టేట్స్‌మన్" పత్రికకూడా ప్రచురించడం గమనార్హం. సొంత వూరిలో జూలై 17 తేదీన ఇంత ఘోరం జరిగినప్పటికీ ప్రజా ప్రతినిధిగావుంటూ కనీసం గ్రామాన్ని సందర్శించకుండా అంతర్జాతీయ యువజనోత్సవాల్లో పాల్గొనేందుకు జూలై 18 వ తేదీన శ్రీ వెంకటేశ్వరరావు మాస్కో వెళ్ళడాన్ని విడ్డూరంగా చెప్పుకుంటున్నారు.

కారంచేడులో తమ వర్గం వారిపై ముఖ్యమంత్రి బంధువులు చేసిన హత్యాకాండ తెలుగుదేశం పార్టీలోని హరిజన శాసనసభ్యులను బాగా కృంగదీస్తున్నట్లు తెలిసింది. అయితే విడివిడిగా కలిస్తే చెప్పుకొని బాధపడుతున్నారు కాని అందరూ కలిసి ముక్తకంఠంతో అసలు నేరస్థులను నిరసించే ధైర్యం వారికి ఉన్నట్లు కనిపించడంలేదు. అధికార పార్టీపై ఈ సంఘటన ప్రభావం బాగా ఉంటుందని, అయితే అది పార్టీని వెంటనే కుదిపి వేయకపోయినప్పటికి శ్రీ రామారావు వైఫల్యాలకు తార్కాణంగా నిలిచి భవిష్యత్తులో అసమ్మతివాదులకు తిరుగులేని ఆయుధంగా పరిణమించగలదని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. కారంచేడు నిందితులను పట్టుకోకూడదని కమ్మప్రముఖుల ఒత్తిడి ముఖ్యమంత్రిపై బాగా పనిస్తున్నది. ఫలితంగా ఆయన పూర్వంలాగ [illegible] ప్రదర్శిస్తున్నారని అసలు నేరస్థులు స్వేచ్ఛగా విహరిస్తున్నారని తెలుగుదేశం వర్గాలవారు అంటున్నారు. ముఖ్యమంత్రి ఇటువంటి ధోరణి ప్రదర్శిస్తే న్యాయవిచారణకు ఉత్తర్వు చేసినా [illegible] లోగడ న్యాయ విచారణలకు పట్టినగతే దీనికి పడుతుందని రాజకీయవర్గాలవారు చెబుతున్నారు.

కారంచేడు సంఘటన గురించి మిత్ర పక్షాలవారు నామమాత్రపు ప్రకటనలు జారీచేసి ఊరుకోగా కాంగ్రెస్ మాత్రం

—తరువాత 10వ పేజీలో

* ఈ ఘోరంలో రామారావుగారి వియ్యంకుడు?
* స్వగ్రామంలో ఇంత దారుణం జరిగితే మొహం తప్పించిన అల్లుడు

## 20 ఎకరాల మాగాణి, భవనం

నెల్లూరుకు నాలుగుమైళ్ళ దూరంలో, ముత్తుకూరు రోడ్డునానుకొని 20 ఎకరాల మంచి మాగాణి; సువిశాలమైన స్థలంలో అన్ని ఆధునిక వసతులు కలిగిన విశాలమైన రెండంతస్తుల భవనం అమ్మబడును.

కృష్ణాపట్నం రేవుకు ఓడల రాకపోకలు ప్రారంభం కానున్న ఈ సమయంలో టవునుకు సమీపంలో పుష్కల భవిష్యత్తు కలిగిన ప్రదేశం, వివరాలకు–

ఫోను: 5054, 3334

అప్ట్రాన్ టి.వి.



UPTRON colour TV
The cost effective proposition.

నెల్లూరు, చిత్తూరు, జిల్లాలకు అధీకృత పంపిణీదారులు

వీడియో విజన్ ఫోన్ : 5577

గడ్డం వారివీధి, ట్రంకురోడ్డు - నెల్లూరు.

# ఆఫీసుల చుట్టూ తిరగలేక లబోదిబోమంటున్న టీచర్లు

ఎస్. సి., ఎస్. టి. పిల్లల ఉచిత పుస్తకాలకోసం ఆఫీసుల చుట్టూ తిరగలేక కాళ్ళరిగిపోతున్నాయని, కేసీలు కాళీ అవుతున్నాయని, పిల్లలకు చదువు చెప్పే సదవి ఇటు మునిసిపల్ ప్రాథమిక పాఠశాలల హెడ్మాష్టర్లు, అటు సమితి స్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు లబోదిబో మంటున్నారు.

పుస్తకాలు రెడీగానే వున్నాయి, వచ్చి తీసుకుపోండి అని పత్రికల్లో ప్రకటనలు; తహశీల్దారులవద్ద ధృవీకరణ పొంది తీరాలనే షరతులు పోతే ఒకటి రెండు పుస్తకాలిచ్చి, మిగతావి తమవద్ద లేవనే పొమ్మంటారట; కొత్తవచ్చిన పుస్తకాలు ఎప్పుడొస్తాయో చెప్పరట; మేము పిల్లలకు ఏమి జవాబు చెప్పాలి అంటారు మునిసిపల్ హెడ్మాష్టర్లు, బజారులో దీనికోట్లలో వస్తున్నాయట గదా. చేతిడబ్బులు పెట్టి కొని పిల్లలకు పంపకం చేస్తే క్రమబద్ధంగా, దానికేమైనా వంతుకున్నారా?

నెల్లూరు మునిసిపాలిటీ చిట్టాప్రకారం సమితులంది పరిపాలనా పుస్తకాలు వచ్చిన విషయమే తెల్పరట; తెలిసినా కాకపోతే మొహం చూసి మంత్రిస్తారట; ఇవ్వరు కూడా, ఇంకో రోజు రండి అంటారట; ఆ ఇంకోరోజు ఎప్పుడో తెలియక, సమితి ఆఫీసుచుట్టూ తిరగలేక చస్తున్నామంటారు ఆ టీచర్లు. ఒకనాడు పుస్తకాలిచ్చినా, ఒకటో రెండో బస్తాలు ఎట్లా తెచ్చుకోవాలి? ఖర్చు ఎవరు భరించాలి? అనేది వారి ఘోష.

ఒక సమితి టీచరంటాడు— ఒకటో

## జిల్లా వార్తలు

తరగతి పుస్తకం ఖరీదు రూ 1.80లట; అర్లాములో ఉచితంగా ఇచ్చే పుస్తకాలు ఐదారేసట. అపుస్తకాలకోసం సమితి ఆఫీసుకుపోతే పుస్తకాల ఖరీదు ఏడెనిమిది రూపాయలైతే, టీచరుకయ్యే ఖర్చు పది రూపాయలట, ఎన్నిసార్లు తిరుగుతారు? దానిదాంతో జీతంలో ఎంత ఖర్చుపెట్టుకుంటారు?


సోషల్ వెల్ఫేర్ వాళ్ళు అనుకుంటాము; దున్నా ఇస్తారు. ఎప్పుడిస్తారో. ఏ పైజాని ఇస్తారో దేవుడికెరుక ఒక్కోసారి వారు చిన్న పిల్లలకిచ్చే దుస్తులు టీచర్లకు కూడా పెద్దవవుతాయంటారు; పుస్తకాలు, గుడ్డలు సోషల్ వెల్ఫేర్ ఆఫీసుకో చెదలు పట్టిపోయేట్టుగా మూలుగుతుంటాయట పీటిలోకూడా కొన్ని సోషల్ వెల్ఫేర్ ఆఫీసులో, గిరిజనులకు గిరిజన సంక్షేమ కార్యాలయంలో ఇస్తారు. అంటే సమితిలో పనిచేసే ఒక టీచరుగాని, హెడ్మాష్టరుగాని స్కూలువదిలి వదలి, స్వంత ఖర్చుతో మూడుచోట్లకు తిరగాలన్న మాట.

ఈ విధంగా ఆఫీసులచుట్టూ టీచర్లు తిరుగుతుంటే, స్కూళ్ళలో చదువెవరు చెప్తారు? మునిసిపాలిటీలుగాని, సమితులు గాని ప్రత్యేక వాహనాల్లో తీసుకపోయి ఆయా స్కూళ్ళలో పంపకం చేసినట్లైతే ఎంత బాగుంటుంది? జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ మస్తానరెడ్డి ఈ విషయంలో చొరవతీసుకొని, టీచర్లను తిప్పకుండా తగిన ఏర్పాటు చేయించడం బాగుంటుంది.

### వెంకటాచలం టీచర్లు

ఉపాధ్యాయ సేవా సంఘాల వెంకటాచలం సమితి శాఖకు ఎన్నికలు జరిగాయి.

—10వ పేజీలో




## పినాకినీ తీరం

### చంద్రశేఖరరెడ్డికి లడ్డులాంటి సంస్థ!

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికి లడ్డు లాంటి సంస్థ దొరికింది. 'ఉదయం' లో చేతిడబ్బు చెల్లపుచేసి జారీచేసిన 'అన్న' ఆరాధనా ప్రకటనలు వృధాపోలేదు. "ప్రజాస్వామ్యానికి ముప్పు" ఏర్పడి నపుడు భాస్కరరావు వైపుకు జారిపోయి మళ్ళీవెంటనే వెనక్కి తీసుకున్న దుష్ఫలితంగా 1985 మార్చిలో శాసనసభ అభ్యర్థిత్వం జారిపోయినా, తర్వాత మంచి పదవే లభించింది. కాలుజారుడికి ఏదో ఆశించినట్లు సంజాయిషీ చెప్పుకొనివుంటాడు; తమ్ముడి మాటకు అన్న జన్ అయిపోయివుంటాడు; పాత పదవిని పునరుద్ధరించాడు.

పూర్వం పంచాయతీరాజ్ ఛాంబర్ అనేవారు; ఇప్పుడు పంచాయతీరాజ్ పరిషత్తు అంటున్నారు; దానికి శ్రీ చంద్రశేఖరరెడ్డి ఇప్పుడు అధ్యక్షుడు. దానికి క్యాబినెట్ హోదా వుందో లేదో తెలియదుగాని, జండావుండేకారు, హైదరాబాదుకు పోయినప్పుడు ఎ డి సి. ఇన్నిట్రోతులు గిన్నిటోతులవుండే పుట్యోగం. అధికారాల విషయంలో ఈ పదవి అలాగే స్తనమేకాని, చంద్రశేఖరరెడ్డి అదృష్టం, అధికారంలేని ఆ పదవిలో కూడా ఆయన కోటీశ్వరుడే అవుతున్నాడు. అంటే పంచాయతీరాజ్ పరిషత్తుకు కోటిరూపాయలు విలువచేసే భవనాలు కట్టించబోతున్నారు! ఆ భవన సముదాయానికి మొన్న ముఖ్యమంత్రి చేత శంకుస్థాపన చేయించారు. కోటి రూపాయల నిర్మాణవ్యయం, ఏటా అద్దెల రూపంలో సర్వాంగ లక్షల రూపాయల ఆదాయంవచ్చే సంస్థకు తాను అధిపతి అంటే చంద్రశేఖరరెడ్డిగారికి ఇకకొరతేమి వుంది?

కాని దానితో ఆయన సంతృప్తిపడ లేదు. పంచాయతీ సమితులకు ప్రాథమిక పాఠశాలలమీద పెత్తనం వుందట; జిల్లాపరిషత్తులకు ఉన్నత పాఠశాలలమీద అధికారమున్నదట; తన పంచాయతీ రాజ్య పరిషత్తుకు ఎయిడెడ్ కాలేజిల మీద అదుపైనా లేకుంటే తన సంస్థ, తాను నిరర్థకమట! అందువల్ల ప్రయివేటు కాలేజీలమీద కర్రపెత్తనం పెత్తనాన్ని ప్రసాదించవలసిందిగా ఆయన శంకుస్థాపన సభలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశాడు: చేసిన విజ్ఞప్తి వృథాపోలేదన్నట్లు ముఖ్యమంత్రిగారుకూడా ఇది పరిశీలించదగిన సలహాయేనని సమాధానమిచ్చాడు; ఈ మాటతో చంద్రశేఖరరెడ్డి సంతుష్టాంతరంగుడై వుండాలి.

అసలు ముఖ్యమంత్రిగాని, మరొకరుగాని చంద్రశేఖరరెడ్డిని పిలిచి పైగ్గా చెప్పలేరాదు; రాష్ట్రంలోవుండే ప్రయివేటు కాలేజీలన్నిటినీ నెత్తిన సుకొని పేగడం సమ్మంచికాదు; ఒక విద్యానగర్ సంస్థలమీద మాత్రం పెత్తనం ఇవ్వండి చాలు అని చెప్పలేదు. నేనెందుకిట్లా వూహిస్తున్నానంటే, అర్థ రాత్ కోటలో కపటద్వారం వున్న ఒక అతపిల్లల జూనియర్ కాలేజీని విక్రయించలేక; జిల్లాకువచ్చే ప్రతిమంత్రిని, వున్నతాధికారిని ఆ కాలేజీని ప్రభుత్వం తీసుకునేటట్లు చేయమని ప్రార్థించే చంద్రశేఖరరెడ్డి రాష్ట్రంలో వుండే సంద లాది ప్రయివేటు కాలేజీల బాధ్యతను పైనవేసుకోగలడా? విద్యానగర్ కాలేజీలు ...

జిల్లా పరిషత్తులో చంద్రశేఖరరెడ్డిగారి ... ప్రయివేటు కాలేజీల ... 'పరిషత్తు' ఆధీనమైతే ... అక్కరలేదు;

ప్రయివేటు కాలేజీలను ... ప్రభుత్వం ... చక్కగా నడవగలిగే ... చంద్రశేఖరరెడ్డిగారు, ... పంచాయతీ పరిషత్తుకు ప్రయివేటు కాలేజీలను ... ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయవలసివస్తుంది.

### చంద్రబాబు ప్రకటన

### ఒక కుంభకోణం!

తనమీద వచ్చిన ... ఆరోపణలను ... ముఖ్యమంత్రిగారి చిన్నల్లుడు శ్రీ చంద్రబాబునాయుడు నెల్లూరుకు వచ్చి ... వంపుట వలను వ్యదహరించారు. కానీ ఆమాయకులైనట్లు, ఇతరులు, తనపేరును వుపయోగించుకొని తనకుచెడ్డపేరు తెస్తున్నట్లు ఆయన రుజువుచేసుకోడానికి దినపత్రికల ద్వారా ప్రయత్నించాడు.

పిలికవీంద్రప్రసాద్‌బాబు అనే యువకుడికి స్వతంత్రపాళ్య వద్ద రోడ్లో ఒక ... మునిసిపాలిటీ వారు దాన్ని తొలగించారు. అతని ... ఎవరైనా సహాయం చెస్తారో ఏమోగాని, అప్పటి మునిసిపల్ కమిషనరు శ్రీ ... రామకృష్ణకు పి. ఎ. ఫోను చేసినట్లు కమీషనరుకు ఫోను చేశారట ... ఫలించింది; తొలగించబడిన ... పునరుద్ధరించబడింది. ఈమార్గం ... దేమోనని ప్రక్రియను ఒక వుద్యోగంకోసం కమీషనర్ మీదనే ప్రయోగించారట. ఈసారి రామకృష్ణకు ... పెద్దమనిషి చంద్రబాబునాయుడుగారి పేరే వుపయోగించి ఫోను చేశారట; కమీషనర్‌గారికి అనుమానం వచ్చి ... ఫోను చేసి ... కొని ... ద్వారా ... పంపించి ... జైల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.

చంద్రబాబునాయుడుగారు దినపత్రికల వారికి చెప్పిన ... ఏమిటో, ... తెలియలేదు. చంద్రబాబుగారిని హైదరాబాదు ... రులు ఈ సంఘటనలో ... పేర్లడిగా ... చెప్పి ... 

—10వ పేజీలో

# తెలుగింటి వంటకాల పరిమళం ప్రపంచమంతా ప్రసరింపజేస్తున్న ఆర్. ఆర్.

అమెరికాలోవున్నా ఆంధ్రుడికి ఆవకాయకు చుట్టరికం తెగదు తెలుగువారి భోజన ప్రియత్వమది. ఎండు రొయ్యె ముక్కను కారం పులుసులో నంజుకుని కడుపునింపుకునే తత్వంకాదు మనది. పసిమితో నిగనిగలాడే పచ్చరిటాకునిండా ఆవకాయ నుండి గడ్డపెరుగువరకు ఏదీ తప్పిపోకుండా ప్రతినిత్యమూ ఆరగించనిదే కడుపునిండినట్లుండదు మనకు.

తమ ఘుమఘుమలతో అందరినీ అలరించే, వంటకాలు తెలుగిళ్ళకే పరిమితం కావాల్నా? పీటపరిమళం తక్కిన ప్రపంచంకూడా ఆస్వాదించవలసిన అవసరంలేదా? అన్న ప్రశ్నలు తల ఎత్తినప్పుడు రుచి విలువ ఎరిగిన కన్న దిగులేతంపుకొచ్చింది మన రమణారెడ్డికి. కన్నదిగుల కళాత్మక హృదయం, రసజ్ఞతల నెరిగినవారు కాబట్టే, తెలుగు రుచులు తొలుత వారికందించాలనుకున్నారాయన.

రమణారెడ్డి అంటే ఎవరో పరిచయం చేయవలసిన అవసరం నెల్లూరీయులకు లేదుకదా! "మంజు" తెలిసినవారికి, రమణారెడ్డికూడా సుపరిచితులే. మాంసాహారంలో అంత మధురిమ వుంటుందని మనకు తెలిపింది మంజు హోటలే!

దరిదాపు రెండు దశాబ్దాల క్రితం నెల్లూరులో "మంజు" రాష్ట్రంలోకెల్ల ఉత్తమోత్తమ మాంసాహార హోటల్‌గా పేరుపొందింది ఆతర్వాత మంజుబాంబూ హట్ వెలసినా, తీపి మిఠాయిలు పంచినా రమణారెడ్డి రుచులకే రుచికల్పించి సింహపురీయులను సమ్మోహనపరచారు;



గాంధీ నగర్ ఆర్ ఆర్ అనెక్స్

ఈ రోజు బెంగుళూరు నగరంలో తెలుగింటి భోజనానికి ఆర్ ఆర్ హోటల్ పేరుపొందిందంటే, ప్రథమ స్థానం సంపాదించిందంటే, నెల్లూరు "మంజు"అనుభవమే అందుకు కారణం.

బెంగుళూరు నగరంలో ఎవరినైనా అడగండి_ నూటికి నూరుపాళ్ళు ఆంధ్ర వంటకాలను సాంప్రదాయ రీతిలో, అరిటాకులో వడ్డించి, రుచులలో నలభీమ పాకాలను తలపించే ఉత్తమ హోటల్ ఏదో చెప్పమనండి_ అందరినుంచివచ్చే సమాధానం ఒకటేఒకటి_ అది హోటల్ ఆర్ ఆర్_రుచుల మర్మమెరిగిన బెంగుళూరీయుల ఏకాభిప్రాయం ఇది కావడంలోనే ఆర్ ఆర్ ప్రత్యేకత ప్రతిఫలిస్తూంది.

"ఈ వేకువ విరిసిన మల్లెమొగ్గ ఎవరికెరుక నిన్నపడిన మూగబాధ" అన్న కవి వాక్కువలె ఈ రోజు ఆర్ ఆర్ హోటల్, ఆంధ్రభోజనానికిమారుపేరుగా విలసిల్లగలుగుతుందంటే. దానివెనుక సంవత్సరాలతరబడి రమణారెడ్డి అనుభవించిన యాతన, పడిన శ్రమ ఊహించలేము. రమణారెడ్డి సహధర్మచారిణి శ్రీమతి శ్యామల, జీవితంలోనేకాక, హోటల్ నిర్వహణలోకూడా సహచర్యం వహించి ఎంత శ్రమించిందో చెప్పలేము.

ప్రతిపనీ స్వయంగాపర్యవేక్షించడం స్వతంత్రంగా చేసుకోవడం ఈ జంటకు అలవాటు. దాన్ని అలవాటు అనడం కంటే, విజయంకోసం పోరాటం అనడం సమంజసం.

ఒకరికొకరు తోడుగా వేకువన 5 గంటలకు లేచి ఉప్పు పప్పునుంచి ప్రతి వస్తువూ మేలిమిరకమైనది ఎంచి తెచ్చుకొనడం, తాజాగా నిగనిగలాడే లేలేత కూరగాయలకోసం తిరిగి తిరిగి సేకరించడం; మృదువైన మంచి మాంసం స్వయంగా పరీక్షించితేవడం కొన్నేళ్ళ




స్వర్గీయ రామచంద్రారెడ్డి

పాటు వీరి దినచర్యగా కొనసాగింది.

అంతటితోనే బాధ్యత తీరిందనుకొనేవారు కాదు; వంటిల్లో పీఠంవేసుకుని కూర్చుని పొయ్యిమీదనుంచి దిగే ప్రతి వంటకాన్ని తిని చూసి, రుచి గమనించి సంతృప్తి కలిగితేనే గడప దాటించేవారు. అందువల్ల, టేబుల్‌దగ్గర కూర్చొని అవి రావురని ఎదురుచూసే భోక్తలకు కమ్మటి

_కొరవ 9వ పేజీలో

## “ఆంధ్ర కమ్మదనం మరి చేరింది అరబ్ దేశంలో” ఆర్ ఆర్ బెంగుళూరు- షార్జా కమ్మదనం ఒక్కటే-అదే ఆర్ ఆర్ ప్రత్యేకత




అవునండీ. ఆంధ్రభోజనం కమ్మదనం షార్జా ప్రజలకోసం ఆర్ ఆర్ రెస్టారేంట్స్ ద్వారా అరబ్ దేశంలోని షార్జా చేరింది. ఆర్ ఆర్. ప్రత్యేకతే కమ్మదనంలోని అనుభవం అహ్లాదం ఒకటేనని చూపించడం.

మరి బెంగుళూరు ప్రజలకు మొట్టమొదట ఆంధ్రకమ్మదనం అందించినది. ఆర్ ఆర్ యేగదా! ఇప్పుడు మరి ఎప్పుడు కూడా కర్ణాటకలో ఆంధ్ర కమ్మదనం అందించే ప్రత్యేకత ఆర్ ఆర్ కేదక్కింది.



ప్రఖ్యాత సినీతార రేఖచే RR SHARJAH ప్రారంభోత్సవం

Bangalore · RR PLANTAIN LEAF Air-conditioned Bangalore

RR: Bangalore or Sharjah, the taste is the same. Very distinctive.

VIBRANT



బ్రిగేడ్ రోడ్డులోని ఆర్ ఆర్ బ్రిగేడ్స్

(ADVT)

## నెల్లూరు ముచ్చట్లు
విక్రమకుడు

### కలెక్టరు

కొత్తకలెక్టరు శ్రీ జవర్ హుసేన్ 10 తేది చార్జి తీసుకున్న విషయం పాఠకులకు తెలుసు.

హుసేన్‌గారు ఉత్తర ప్రదేశీయుడు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారు 1967-72 మధ్య ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా వున్నప్పుడు శ్రీ హుసేన్ హైస్కూలు విద్యార్థి అట. దాన్ని జ్ఞాపకం పెట్టుకొని 10 తేది చార్జి తీసుకునేముందు గోపాలరెడ్డిగారిని చూచి, ఆయన ఆశీస్సులు పొంది ఆ తర్వాత చార్జి తీసుకున్నాడట. ఇది గొప్ప విశేషమేకాదు! ఎంతో పెద్ద ప్రదాయకుడు, సంస్కారి అయితే తప్ప ఈనాటి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు ఇటువంటి గౌరవమర్యాదలు పాటించరు. ఆ మనిషితో మాకు పరిచయం లేకపోయినా, అయినప్పటికీ మేము ఇంతవరకు చూడక పోయినా హుసేన్‌గారి గుణశీలము దీన్నిబట్టే తెలుసుకోవచ్చునని పిస్తుంది.

### శ్రీనివాసులురెడ్డి

కేంద్రమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు 22, 23 తేదులలో గోవాలో విశ్రాంతి తీసుకుని వెళ్ళారట. ఆయన రాక, పోక రెండూ ఎవ్వరికి తెలియవే.

### జనార్దనరెడ్డి

శ్రీ నే. జనార్దనరెడ్డి రేపు(27తేది) ఉదయం వాకాడు వచ్చి, మధ్యాహ్నం 3 గంటలకు నెల్లూరు చేరుకొని; 28 తేది ఒంగోలుపోయి, 29 తేది నెల్లూరుకు తిరిగివస్తారట.

కాంగ్రెసు హరిజన మండలి కార్యకారకులు నిరసనగా 29 తేది ప్రదర్శన, 31 తేది బంద్‌కు పిలుపు ఇచ్చింది. ఆ సందర్భంలో ఏమైనా వస్తున్నారేమో తెలియదు.

తె.కాం. అధ్యక్షుని నియామకం జరిగి రోజులు గడుస్తున్నా, ఈనాటివరకు కార్యనిర్వాహకవర్గంలేదు; అసలు తె.కాం. అధ్యక్షుడు నెల్లూరులో వున్నట్లులేదు! హైదరాబాదులో ఆ కార్యనిమగ్నులై వున్నారేమో మరి!

### పదవికోసమేనా?

కాంగ్రెసు పక్షపునపై మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ మాదాసు గంగాధరంగారితో కలసి, జి.ప. చేర్మెన్ శ్రీ సి.హెచ్. బాలచెన్నయ్యగారు చేసిన పత్రికా ప్రకటన (ఈనాడు - జులై 25) విస్మయం కల్గించింది. హరిజనుడనేది పదవి పరిరక్షించడానికి ఒక అర్హతేనా అనిపిస్తుంది!

ఈ విషయంలో కొందరు తెలుగుదేశం పార్టీపై బురదచల్లడానికి ప్రయత్నిస్తున్నారట; ఇది కేవలం దుష్ప్రచారమట; వారికులం ప్రభుత్వం అనేకపోరాటాలు కల్పిస్తూ, హోమంపై కఠిన చర్యలు తీసుకోడానికి చేస్తున్న కృషిని కొందరు నాయకులు తమ స్వార్థంకోసం వక్రీకరిస్తున్నారట. ఇదీ వారి ప్రకటన.

గంగాధరంగారు ఇటువంటి ప్రకటన చేస్తే అర్థంచేసుకోగలం. కాని హరిజనుడుగా అధికారానికి వచ్చిన శ్రీ బాలచెన్నయ్య ఇంతగా ఆత్మను చంపుకొని వ్యవహరించడంవిచారకరం. పదవిపోతే మళ్ళీ రావచ్చు; కాని ఆత్మాభిమానం, ఆత్మగౌరవంపోతే మళ్ళీ వచ్చేనిగాదే!

అదిసరే; అయినదానికి కానిదానికి ఆగంచేసే జిల్లాలోని హరిజననాయకులు కాంగ్రెసు విషయంలో పెదవి విప్పరేమి?

### ఫిల్మ్‌ల్యాండ్ అరెస్టులు - పోలీసు తొందరపాటు

నెల్లూరు సినిమా ఎగ్జిబిటర్లు విజయమహల్ గేటు సమీపంలో నెలకొల్పనున్న "ఫిల్మ్‌ల్యాండ్" అతిథిగృహంపై 22 తేది పోలీసులు దాడిచేసి, పేకాటలో కాలక్షేపంచేస్తున్న 27 మందిని అరెస్టు చేశారట. —కొనసాగింపు 8వ పేజీలో

"పరిశుద్ధ పాలన" కు ఒక నిలువుటద్దం!

# ఒకవ్యక్తి లాభం కోసం కావలి ప్లేగ్రౌండు అన్యాక్రాంతం!

"పరిశుద్ధమైన పరిపాలన" అని ప్రకటన చేశారు 'అన్న'; అవినీతి నిర్మూలనకు కొత్తచట్టాలు కూడా చేశారు ఆయన. ఈ క్రింద వివరించబోతున్న వ్యవహారం అన్నగారు ప్రకటించిన పై రెండు అంశాల్లో దేన్నిందకు వస్తుందో పాఠకులనిర్ణయానికే వదలిపెడుతున్నాము.

అసలు విషయాన్ని ఒక్కమాటలో చెప్పాలంటే నార్తుమోపూరుకు చెందిన శ్రీమతి ఆర్. ఇందిరమ్మకు కావలి జిల్లా పరిషత్తు హైస్కూలు ఆటస్థలంలో 25 సెంట్లు -అంటే 150 అంకణాలు- ముష్టి రూ 1750 లకు విక్రయించడం జరిగింది. అంటే అంకణం పన్నెండు రూపాయలన్నమాట!

నార్తుమోపూరుకు చెందిన ఇందిరమ్మకు, కావలిలో హైస్కూలు ఆటస్థలాన్ని అమ్మవలసిన అవసరం ఏమి కలిగింది అంటే, జిల్లా అభివృద్ధి అధికారిగారి 18-6-85 తేది కలిగిన ఆర్. సి. నెం. హెచ్ 3-6885/82 (జి.ప.) వత్రికారం ....for the formation of a road to join the house site plots.... అంటే తన ఇండ్ల స్థలాల ప్లాట్లను కలిపేందుకు రోడ్డు నిర్మాణానికి హైస్కూలుకు చెందిన ఈ స్థలాన్ని ఆమె కోరుకుని అడిగిందట. ఆమెకు ఈ భూమిని విక్రయించడంలో తమ చర్యను సమర్థించుకోవడానికి డి.డి.ఒ. గారు పై ఉత్తరువులోనే దానికి ఒక పబ్లిక్ ప్రయోజనాన్ని కూడా కల్గించారు! హైస్కూలు స్థలాన్ని విక్రయం ద్వారా స్వాధీనం చేసుకొని, రోడ్డువేసి, ఆమె దాన్ని మునిసిపాలిటీకి అప్పగించాలని అందులో ఒక షరతు పెట్టారు; ఈ షరతుకో ఈ లావాదేవీ వ్యక్తిగతమైంది కాకుండా, ప్రజలకోసం చేసినట్లు భ్రమ కల్పించవచ్చునేది బహుశా జిల్లా పరిషత్తు అధికారుల ఆలోచనై వుండవచ్చు.

కాని ఇందిరమ్మగారికి ఈ స్థలాన్ని దత్తంచేయడంలో డి.డి.ఒ. గారి దొక్కరిదే బాధ్యతకాదు! జి.ప. జనరల్‌బాడీ తీర్మానంమొదలు, కలెక్టరు కుమారి మజారాణ్నగారి ఆమోదంవరకు అన్నీ పద్ధతిగానే జరుపబడ్డాయి, అయితే

మా ప్రత్యేక విలేఖరి

ఇక్కడ గమనార్హమైన విశేషం ఒకటుంది- ఇందిరమ్మగారు ఈ స్థలంకోరుతూ దరఖాస్తుపెట్టుకున్నది 28-8-83 తేదిన అయితే; జి.ప. జనరల్‌బాడీ తీర్మానించింది 19-10.84 తేదీ సమావేశంలో అయితే; ఆ విక్రయానికిగూర్చి గజెట్‌లో ప్రకటించింది 23-1.85 తేదినఅయితే; అది ఆమెపేరుతో 21.6.85 తేదిన రిజిస్టరైంది. అంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో దరఖాస్తు పెట్టబడితే, తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరై, విక్రయం పూర్తి అయిందన్నమాట!

కావలి పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆస్థలాన్ని తనిఖీచేసి ఆమెకు దాన్ని అమ్మవచ్చునని సిఫారసు చేశాడట; కావలి తాసిల్దారుగారు ఎకరా ఏడువేల రూపాయలధర నిర్ణయించారట; కావలి ఆర్.డి.ఓ. గారు ఆ ధరను ధృవపరచారట! జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసరు, కావలి పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్.డి.ఓ. గారలు సంయుక్తంగా ఆస్థలాన్ని సందర్శించి, తాసిల్దారు నిర్ణయించినధర న్యాయంగావున్నదనే అభిప్రాయానికి వచ్చారట! జి.ప. జనరల్‌బాడీ ఈ విక్రియాన్ని ఆమోదించవలసిందిగా కలెక్టరును కోరుతూ తీర్మానించిందట! కలె —కొనసాగింపు 8వ పేజీలో


స్థాపితం : 1982 Phone : 5856

శ్రీ గునుపాటి వెంకటరమణారెడ్డి
జూనియర్ కళాశాల
(Opp. పాత పెద్దాసుపత్రి)
సంతపేట - నెల్లూరు.

M.P.C., Bi. P. C. C.E.C మరియు H. E C గ్రూపులలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తు చేసుకొనుటకు ఆఖరు తేది 31-7-1985

వై.సి. రంగారెడ్డి
కరెస్పాండెంట్



●●● సంస్మరణ



మా ఇంటి ఆశాజ్యోతి, అనురాగమూర్తి

శ్రీమతి సూదలగుంట రమణమ్మ

పరమపదించి 1-8-85 తేదీకి మూడు సంవత్సరాలు నిండింది.

తృతీయ వర్ధంతి సందర్భములో

ఆమె ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తున్నాము.

సూదలగుంట పుల్లయనాయుడు. భర్త
సూదలగుంట వెంకటరమణయ్యనాయుడు - సర్పంచ్
„ రఘురామయ్యనాయుడు - కుమారులు
రాజేశ్వరమ్మ, విజయలక్ష్మి - కోడళ్ళు
నాగార్జున, శ్రీనివాసులు, జనార్దన - మనుమళ్ళు
ప్రేమలత, ఉమ, గౌరి, పద్మ - మనుమరాళ్ళు

ఇందుకూరుపేట

# అరబ్ దేశాల్లో ఆర్ ఆర్

(4వ పేజీ తరువాయి)

వంటకాలే పరిచయం చేసేవి.

ఆర్ ఆర్ హోటల్ విజయ రహస్య మంటే ఇదే: నిజానికి రమణారెడ్డికి హోటల్ నిర్వహణలో ఎటువంటి అను భవం లేదు. దేశంలోప్రఖ్యాత యూరో తయారీ సంస్థలో ప్రధాన కెమిస్ట్‌గా ఆయన జీవితం ఆరంభమైంది. ప్రయో గశాల నిపుణతకు, మాంసాహారవంటే



**ఆర్ ఆర్ అనే రెండక్షరాలకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన రమణారెడ్డి**


నేర్పుకు సంబంధమేమీ లేకపోయినా, రమణారెడ్డి దీక్ష, పట్టుదల, కృషి ఎంచుకున్న వృత్తిరంగంలో ఆయనకు విజయ సోపానాలు పరిచాయి.

పునాదులు బాగా పడ్డాయి కాబట్టి ఇప్పుడు రమణారెడ్డి ఆ కష్టం పడకపోయినా ఆయన హోటళ్ళు దిగ్విజయంగా జరిగిపోతున్నాయి. హోటలు రంగంలో నిష్ణాతులైన నిపుణుల ఆధ్వర్యంలో సాఫీగా సాగిపోతున్నాయి.

1977 నవంబరులో ఆయన బెంగుళూరులో ఆర్ ఆర్ హోటల్ ప్రారంభించారు. అప్పటినుంచి అనునిత్యం అభివృద్ధే. 1979 కల్లా బ్రిగేడ్ రోడ్డులో, ఆర్ ఆర్ బ్రిగేడ్స్ వెలిసింది. 1981లో ఆర్ ఆర్ అనెక్స్ ఆవిర్భవించింది.

హోటళ్ళు ఎక్కడ పెట్టినా ఎవరు నడిపినా రుచి, శుచి మాత్రం ఆర్ ఆర్ ట్రేడ్ మార్కునే. బెంగుళూరులోని హోటళ్ల త్రయం ఒకదానిమీద మరొక టిగా వ్యాపారాభివృద్ధి సాధించడానికి కారణమిదే.

రమణారెడ్డి విజయమాలలో ఇవన్నీ మణిపూసలైతే, ఈ ఏడాది ఆయన అరేబియా దేశంలోని షార్జాలో ప్రారంభించిన నూతనశాఖ వజ్రతుల్యం. సినీనటి రేఖ అదేపనిగా విమానంలో ఎగిరిపోయి షార్జాలో ఆర్ ఆర్ హోటల్‌కు రిబ్బను కత్తిరించి, వంటకాలు రుచిచూచి వచ్చిందంటే, ఇక ఆర్ ఆర్ హోటళ్ళ ఖ్యాతి ఎంతదూరం వ్యాపించిందో, ఆంధ్ర వంటకాల పరిమళం ఎట్లా ప్రపంచ వ్యాప్తం అయిందో, రమణారెడ్డి సమర్థతవల్ల దేశ విదేశీ ప్రముఖులను ఎట్లా ఆకర్షించిందో చెప్పకనే అర్థమవుతుంది. మరొక ప్రముఖసినీనటుడు రాజ్‌కపూర్ బెంగుళూరులోని ఆర్ ఆర్ హోటల్‌కు వచ్చి రమణారెడ్డిని ఆశీర్వదించి వెళ్లారు.



రాజ్‌కపూర్‌తో రమణారెడ్డి

చికెన్, మటన్ బిరియానీలు ఆర్ ఆర్ హోటళ్ళలో అద్భుతమైన వంటకాలు. వీటికోసం ఆయన ఆంధ్ర నుంచి బియ్యాన్ని ప్రత్యేకంగా దిగుమతి చేసుకుంటారు. ఇక్కడ మరొక ఆకర్షణీయమైన అంశం_ గోంగూరపచ్చడి. హోటల్‌కు వచ్చే వేలాది భోక్తలలో గోంగూర పచ్చడి రుచి మెచ్చుకోనివారు చాలా చాలా అరుదు. గోంగూర ఆకులు కూడా ఆంధ్రనుంచి రావలసిందే!

చికెన్ సిజలర్సు, మటన్ వేపుడు వంటకాలతో చవులూరించే రుచుల సంగతి, తిని చూడవలసిందేతప్ప. చెప్తే అర్థంకాదు.

తాను ఎక్కడ హోటల్ నడిపినా, ఘనవిజయం సాధిస్తున్నాయంటే, దాని వెనుక తమ సిబ్బంది అంకితమైనసేవ, శ్రమ ఎంతోవున్నాయంటారు రమణారెడ్డి.

ఇన్నేళ్ళనుంచి వ్యాపారం చేస్తుంటే, ఒక్కసారికూడా తనకు వారితో సమస్య ఎదురుకాలేదట. నాకు పనివాళ్ళ సహకారం అందివ్వడమేకాదు, నా కష్టమర్లకు వినయపూర్వకమైన సేవలు అందిస్తున్నారు_ అన్నారాయన. తమ హోటల్ వంటవాళ్ళపట్ల రమణారెడ్డికి ప్రత్యేక అభిమానం. ఎందరెందరో, ఎంతెంతో పెద్ద జీతాలిస్తామన్నా, వారు ప్రలోభ పడలేదని చెప్తాడు.

అయితే వీరందరినీ రమణారెడ్డి ఎంత ప్రేమతో చూసుకొంటాడో ఆ సిబ్బంది నడిగితే చెప్తారు.

తన పేరులోని మొదటిఇంగ్లీషు అక్షరాలను కలిపి రమణారెడ్డి ఈ హోటల్‌కు నామకరణం చేశాడు. అది, ఆయన తండ్రి రామచంద్రారెడ్డికికూడా అనువర్తిస్తాయి.


తెలుగువారి వ్యాపారదక్షతకు, తెలుగు వంటకాల ఘుమఘుమలను ప్రపంచ వ్యాప్తం చేయడంలో ఆర్ ఆర్ హోటల్. రమణారెడ్డి ఎంతో కృషిచేస్తున్నారు. ఆయన భావిజీవితంలో మరిన్ని విజయాలు కలగాలని ఆశిద్దాం!


ప్రక్క బొమ్మలలోని విశేషాలు


1) ఆర్ ఆర్. బ్రిగేడ్స్‌లో అత్యంతాధునికంగా తీర్చిదిద్దిన ఎ సి. డైనింగ్ రూం.
2) ఆర్.ఆర్. హోటళ్లలో ఎప్పుడు చూసినా ఇదే దృశ్యం.
3) చవులూరించే చికెన్ సిజలర్సు
4) ఘుమఘుమలాడే బిరియాని
5) ఆర్, ఆర్. స్పెషాలిటీలతో అరిటాకూ ఒకటి











(ADVT)

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు
బ్లూ ప్రింట్‌లు, వగైరాలను
మీరు ఇచ్చినవెంటనే మా
ఆటో జెరాక్స్‌నందు
నిమిషానికి 30 కాపీలు
తీసి ఇవ్వబడును
ఆటో జెరాక్స్
రాధాథియేటరు ఎదురు - నెల్లూరు
గ్రామ్సు: జెరాక్స్ ఫోన్: 8649

ఇంగ్లీషు నేర్చుకొంటారా?

(Speaking & Writing)
A Complete gramar Course
Very useful for:
Students, Competitors,
Employees, Businessmen,
Foreign-goers, House-wives
etc Starting New Batches.
Join soon.
Ladies & Gents
Loyola College
Estd : 1976
Opp: Street to 4 Town Police Station,
Near- V. R. College
Nellore.

కావువీధి పెండి మార్పు బడివది.


జమీన్ రైతు చందా
సంవత్సరం చందా రు. 40-00
అర్థసంవత్సరం రు. 20-00



ఇదిగో! క్రొత్త
ప్రెస్టేజ్
ఫోన్: 4212
బాబు ఎలక్ట్రానిక్స్
కావువీధి నెల్లూరు
NAGA

ముస్తాబులో మార్పు!


లోధ్ర
దాదాపు 80 సంవత్సరములుగా ప్రకృతి సిద్ధమయిన ఆరోగ్యమును స్త్రీలకు ఇచ్చుచున్నది.
ఉచిత వైద్య సలహాకు ఈ కూపనును పూర్తిచేసి మా చాయిలో పంపండి.
పేరు: ..........
చిరునామా ..........
.......... PIN ..........
కేసరి కుటీరం (ప్రైవేటు) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14


డయనోర
రిమోట్ కంట్రోల్ సదుపాయంతో రంగుల టివి
అన్ని మోడల్స్‌లో
పోర్టబుల్, బ్లాక్ & వైట్ టివిలు
స్టాకు సిద్ధంగావుంది. ఈరోజేవచ్చితీసుకోండి.
ఆథరైజ్డ్ డీలర్స్
రామకృష్ణ ఎలక్ట్రానిక్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ : 3919
DYANORA
CT 212 & CT 402 PL
MARK I, MARK II




మా యింటి జ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో
వెలిగేజ్యోతి, మా అభివృద్ధికి కారకులు,
అనురాగంతో మమ్ముల తన గుండెలలో దాచుకున్న ప్రేమమయుడు,

మా తండ్రి

# మాగుంట రాఘవరెడ్డి గారి

## అష్టమ వర్ధంతి

1-8-85 గురువారం పేడూరుగ్రామంలో జరుపబడును.
వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలులు.

-మాగుంట సుబ్బరామరెడ్డి అండ్ బ్రదర్స్
-సిద్దవరపు మధుసూదనరెడ్డి - (అల్లుడు)

Edited, Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)